కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని చైతన్య పరుద్దాం

-2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 29 సెప్టెంబరు 2025 8 పేజీలు

వరుణుని జల్లుల నడుమ

ఘనంగా గరుడ సేవ

- శ్రీవారికి అత్యంత ప్రీతివంతమైన గరుడుని అధిరోహించిన శ్రీనివాసుడు
- వర్షాన్ని లెక్క చేయని భక్తజనసంద్రం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన ఆదివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాల ధరించి భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం 6 గంటల పైన గరుడసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ మలయప్ప స్వామిని గరుడుని పై తిలకించి భక్తిపారవస్యంలో పులకించారు. అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించుకున్నారు.

గరుడ వాహనం - సర్వపాప ప్రాయశ్చిత్తం

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవోఅనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

కళాశాలలో ర్యాగింగ్ 'కలకలం'

- ఒక విద్యార్థిని ఆరుగురు చితకబాదిన వైనం
- వీడియో వైరల్ కావడంతో కేసు నమోదు
- కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్ల కామెంట్స్



విశాలాంధ్ర-పుత్తూరు: విద్యా సంస్థల్లో విద్యాబుద్ధులు నేర్చుకుని బంగారు భవిష్యత్తు కోసం కలలు కనే విద్యార్థులను ర్యాగింగ్ భూతం నిత్యం ఏదో ఒక్క చోట బలి తీసుకుంటూ ఉంది.ఒక్క విద్యార్థిని ఆరుగురు విద్యార్థులు విచక్షణారహితంగా కొడుతూ, కాళ్లతో తన్నుతూ మరొకరు వీడియో తీస్తూ పైచాచికత్వం చాటుకున్నారు. సంబంధిం చిన వీడియా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హృదయ విదారకమైన సంఘటన వీడియో చూసిన నెటిజన్లు షోషల్ మీడియా వేదికగా విద్యాసంస్థల యాజమాన్యం పై మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే... తిరుపతి నియోజకవర్గం పుత్తూరు పరిధిలో సిద్ధార్థ కళాశాలలో పాలిటెక్నీక్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి పై మరో ఆరుగురు విద్యార్థులు హాస్టల్ రూమ్ లో అదుపులోకి తీసుకుని చేతులతో కొడుతూ, కాళ్ళ తో తన్నుతూ విచక్షణా రహితంగా దాడి చేశారు. వద్దని బ్రతిమలాడుతున్నా వదిలిపెట్టలేదు. ఈ ఘటన ఈనెల 20 న జరిగినట్లు సమాచారం.బాధిత విద్యార్థి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 25 వతేదీ దాడి చేసిన 6 మంది విద్యార్థులపై కేసునమోదు చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. దాడి చేసిన వారిలో సత్యసాయి జిల్లాకు చెందిన ఇద్దరు,కడప జిల్లాకు చెందిన నలుగురు విద్యార్థులు గా వున్నారు. దాడి చేస్తున్న వీడియోలు కూడా వారే తీసి వైరల్ చేశారు. ఓ అమ్మాయి విషయమై వివాదం చోటు చేసుకుని దాడికి పాల్పడినట్లు చెబుతున్నారు. కారణం ఏదైనా వుండొచ్చుగానీ విద్యా సంస్థల్లో తల్లితండ్రుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజులు గుంజుతున్నా పర్యవేక్షణ పూర్తిగా విఫలమవున్నట్లు సంఘటనలు గుర్తుచేస్తున్నాయి. ప్రయివేటు విద్యా సంస్థలు పై ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ కొరవడడమే విద్యా వ్యవస్థలలో దారుణాలు జరుగుతు న్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల పై పర్యవేక్షణ కోసం ప్రత్యేక నిఘా సిబ్బందిని నియమించాలి. దీంతోపాటు ప్రతి చోట సిసి కెమెరాల ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో విద్యావ్యవస్థల్లో చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆర్ఎంపీల హవా..

మామూళ్ల మత్తులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో ఆర్ఎంపీలు పీఎంపీలు హవా నడుస్తున్నది. ఒకానొక సందర్భంలో ఎంబిబిఎస్ డాక్టర్ కి ఆర్ఎంపీ డాక్టర్ కి ఇతర ఇతర ట్రైనింగ్ చేసిన డాక్టర్లకు తేడా లేకుండా పోతున్నది. మండలంలో ఎవరి వద్ద ఎటువంటి చికిత్సలు చేయించుకోవాలనే మానసిక సామర్థ్యం లేని వారు ఎక్కువగా ఉన్నారు అనడంలో అతియోశక్తి లేదు. దీన్ని ఆసరా చేసుకుని కొంతమంది ఆర్ఎంపీలు వివిధ ప్రాంతాలలోని గ్రామాలలో డాక్టర్లు లాగా చలామణి అవుతున్నారు. ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స చేయడం వరకు మాత్రమే అర్హులు. సూదులు వేయాలన్న సెలైన్ బాటలు ఎక్కించాలన్న వీరు అనర్హులు అయితే కొంతమంది ఆర్ఎంపి లు సూదులు వాళ్ళే వేస్తారు, సెలైన్లు ఎక్కిస్తారు, అవసరమైతే చిన్నపాటి సర్జరీలు కూడా చేసేస్తారు. దీన్ని అడిగే వారు లేరు. అడగాల్సిన

-2లో

మామూళ్ల మత్తులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు

(మొదటి పేజీ తరువాయి) కొంతమంది డ్రగ్ ఇన్స్పెక్టర్లు,సంబంధిత శాఖ సిబ్బంది, మామూళ్లకు అలవాటపడి పట్టించుకోకుండా పోతున్నారని కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లే తెలియజేస్తున్నారు. డి ఫార్మసీ ఎం ఫార్మసీ చేసినటువంటి వారు మాత్రమే సంబంధిత మెడికల్ షాపులలో మందులు ఇవ్వాల్సి ఉండగా, అలా కాకుండా ఎవరు పడితే వాళ్ళు మందులను ఇచ్చేస్తున్నారు. ప్రతి నెల 5వ తేదీ ఇన్స్పెక్షన్ చేయాల్సిన డ్రగ్ ఇన్స్పెక్టర్లే మామూలు తీసుకొని వెళు న్నారని కొంతమంది మెడికల్ షాప్ యజమానులు తెలియజేస్తున్నారు. అన్ని కరెక్ట్ గా ఉన్నా కూడా మామూలు ఇవ్వకపోతే కేసులు రాస్తున్నారని ఏమీ కరెక్ట్ గా లేకపోయినా మామూలు ఇచ్చేస్తే కేసులు రాయరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలానికి సంబంధించిన గ్రామాలలో వైద్యం చేయడమే కాకుండా చిన్నపాటి మెడికల్ షాపులను కూడా నడిపిస్తున్నారని, ఆ మెడిసిన్స్ ఒరిజినలా డూప్లికేటా డేట్ ఎక్స్పైర్ అయిందా అనే విషయాలు పక్కన పెట్టి ఇష్టారాజ్యంగా సొంత తెలివిని ఉపయోగించి పేదల ప్రాణాలతో చెలగాటాల్లో ఆడుతున్నట్లు మెడికల్ షాప్ యజమానులు తెలియజేస్తున్నారు. ఇటువంటి విషయాలను పరిగణలోనికి తీసుకొని భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదకర ఘట్టాలు జరగకుండా,ఇప్పటికైనా సొంత లాభం కొంత మానుకొని ప్రజల భవిష్యత్తును మదిలో ఉంచుకొని సంబంధిత అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించకుండా ప్రజల జీవితాలతో ఆడుకోకుండా వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని ఆర్ఎంపీ డాక్టర్లచే బాధింపబడిన వ్యక్తులు తెలియజేస్తున్నారు.

పోతుగుంట విజయబాబుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పుత్తూరు: మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పోతుగుంట విజయబాబును కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను స్వయంగా మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు ఘన సన్మానం చేశారు. అంతేకా కుండా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు నేనెప్పుడూ ఎల్లవేళలా ఏ సమస్య అయినా వారికి పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నానని తెలిపారు అలాగే ప్రతి నాయకులు గానీ కార్యకర్తలు గానీ మనమందరం కలిసికట్టుగా పార్టీ కోసం బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వడమాల పేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వైభవంగా కల్యాణ వెంకన్న గరుడోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వేద పండితుల మంత్రాలు, భక్తుల గోవింద నామాలు, మంగళ వాయిద్యాలు, కోలాటాలు, చెక్క భజనలు, దేవతా మూర్తుల కళా రూపాలతో తుమ్మలగుంట గ్రామం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన గరుడోత్సవం వైభవోపేతంగా సాగింది. తిరుమలకు వెళ్లి శ్రీవారి గరుడోత్సవంను తిలకించలేని సుమారు 75 వేలకు మంది భక్తులు తుమ్మలగుంటకు చేరుకుని గరుడోత్సవాన్ని తిలకించారు. రాత్రి 7.30 గంటలకు బయలుదేరిన గరుడవాహనం అర్థరాత్రి 12.30 గంటల వరకు సాగింది. తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తుమ్మలగుంటకు చేరుకోవడంతో వాహనాలను గ్రామంలోనికి రానీయకుండా పోలీసులు నిలుపుదలచేశారు. గ్రామ శివార్లలో ఏర్పాటు చేసిన పార్కింగ్‌లలో మాత్రమే వాహనాలను పార్క్ చేసేలా చర్యలు తీసుకున్నారు. పట్టువస్త్రాలు, స్వర్ణ ఆభరణాలు, విశేష పుష్పాల అలంకరణతో ముస్తాబైన కల్యాణ వేంకటేశ్వరుడు గరుడునిపై మలయప్ప స్వామిగా కొలువుదీరి భక్తులను కటాక్షించారు. వాహన సేవ ముందు కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గరుడవాహనం ముందు కాగడాలు భక్తులను ఆకర్షించాయి.

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి

విశాలాంధ్ర-తిరుపతి: ఏపీ ప్రకృతి వ్యవసాయం ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్.. రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు చేరవేస్తూ ఈ పథకాన్ని ముందరికి తీసుకెళ్తున్న ఉద్యోగులకు 2024 సంవత్సరానివి సంబంధించి 12 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని పెండింగ్ వేతనాలు విడుదల చేయడంలో జాప్యం జరుగుతుందని తక్షణమే వేతనాలు విడుదల చేయాలని, వీరికి హెచ్ఆర్ పాలసీఅమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీధర్, ఎం.రమేష్ బాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల తో కలిసి వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయని ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అన్ని క్యాడర్లకు గత 2023 సంవత్సరంలో దాదాపు 8 నెలల వేతనాలు 2025 సంవత్సరంలో నాలుగు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని గత వేతనాల గురించి అధికారులు ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించడం లేదని ఇలా పెండింగ్లో ఉండడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని వారన్నారు.. అవధ్రతాభావంతో పనిచేస్తున్న వీరికి ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. మహిళా ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విషయంపై రాష్ట్ర స్థాయి అధికారులను అనేకసార్లు కలిసి విన్నవించిన ఫలితం లేని పరిస్థితి ఉందన్నారు. తక్షణమే ఐసిఆర్పి నుండి ఎంటీల వరకు పెండింగ్లో ఉన్న దాదాపు 100 కోట్ల రూపాయల వేతన బడ్జెట్లను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

జీవన శైలి మార్పులతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పుత్తూరు: వడమాలపేట మండలంలోని,ఎస్ బి ఆర్ పురం గ్రామ పంచాయితీ నందు ఆదివారం అమెరికాకు చెందిన అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ వారిచే మరియు ఆ సంస్థ ఫౌండర్ పండేటి భూపతి రాజు సహకారం తో స్థానిక సర్పంచ్ మణి రాజు మరియు లైసెన్ ఆఫీసర్ కోనేటి రవిరాజు ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలంలో కష్టపడి శాఖహారం తినేవారని ప్రస్తుత ఆధునిక యుగంలో శ్రమ తక్కువ మాంసహారానికి అలవాటు పడి పిన్న వయసులో షుగర్, బీపీ, గుండె పోటు, చర్మ క్యాన్సర్, ఊపిరితిత్తులు, కిడ్నీ,వంటి మరెన్నో రోగాలకు గురవుతున్నారని తెలిపారు. వీటిని నివారించుకోవాలంటే ఆహారపు అలవాట్లు జీవనశైలిని మార్చుకోవాలని సూచించారు. అనంతరం డిబిఆర్, మారుతీ, బలరాం, ఆశ్రిత, ఆసుపత్రుల వైద్యులచే సుమారుగా 480 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే కంటి పరీక్షలు నిర్వహించి,47 మందికీ మెరిగైన కంటి శస్త్ర చికిత్సకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా విశ్రాంతి వైద్యాధికారి రవి రాజు, డాక్టర్స్ బలరాం రాజు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మధు కృష్ణారెడ్డి, జయప్రకాశ్, ఆశ్రిత, నాగజ్యోతి, సారిక, ఓకర్స్ గవర్నర్ మాధవ నాయుడు మరియు సర్పంచ్ రవి,రాకేష్, యాదగిరి, యాయతి, సుబ్రహ్మణ్యం రాజు, సుకుమార్ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ఉందని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ముక్కంటి ఆలయ పాలకమండలిమాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా 257 అక్రమంగా కేసులు నమోదు అయ్యాయన్నారు. అన్యాయంగా దళితులు, బీసీలు, మైనార్టీలమీద అక్రమ కేసులు నమోదు చేశారని తెలిపారు. 2029 వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా నూతన ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఆ ప్రభుత్వంలో ఈ అక్రమ కేసులకు పరిష్కారందొరుకుతుందన్నారు. ఏ ఒక్క కార్యకర్త అయిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎక్కడ ఏ ప్రాంతంలో మీకు అన్యాయం జరుగుతుంది మీ ఇంటిని పడగొట్టడం గాని పొలాలను ఆక్రమించడం గాని జరిగినప్పుడు అక్కడే సెల్ఫీ ద్వారా ఫోటో తీసుకుని వాటిని కూడా క్యూఆర్ కోడ్ డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. భవిష్యత్తులో ఏ విధంగా ఈ ప్రభుత్వము అన్యాయం చేసిందో తిరిగి నాయకులకి కార్యకర్తలకి న్యాయం జరిగే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి దీనిని ఏర్పాటు చేశారు. డిజిటల్ బుక్ మరియు క్యూఆర్ కోడ్ ప్రతి యొక్క వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు అండగా ఇప్పుడు జరుగుతుండి అన్యాయాలు అక్రమాలను నాయం పరంగా ఎదుర్కోవాల్సిన విధానాలు కూడా క్యూఆర్ కోడ్ ద్వారా వాటన్నిటిని కూడా నమోదు చేసుకుంటూ భవిష్యత్తులో కార్యకర్తలకు మరియు నాయకులకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, కోగిల సుబ్రహ్మణ్యం, చెవిరెడ్డి మధురెడ్డి, శివయాదవ్, పగడాల రాజు, సూరా సురేష్, ఉత్తరాది శరవణకుమార్, కంఠ ఉదయ్‌కుమార్, సిరాజ్ భాష, పటాన్ ఫరీద్, మున్నా రాయల్, డాక్టర్ శంకర్, పసల కృష్ణయ్య,కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, పసల సుమతి, మునిరత్నం రెడ్డి, ముని కృష్ణారెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, జయ కృష్ణారెడ్డి, జీవికె రెడ్డి, ఏర్పేడు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన నృత్యలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శిల్పారామం నందు దసరా సంబరాలు-2025 కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన 'జరిలయ డ్యాన్స్ అకాడమీ, తిరువెర్కాడు, చెన్నై భరతనాట్యం నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరై కళాకారుల ప్రతిభను చప్పట్లతో అభినందించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మూషిగ వాహనం, గురు బ్రమ్మ గురువు విష్ణు, గజాననం, వరుఘవే వరుఘవే, పారుకడల్ అలై మేలే, బ్రమ్మ మొకటే, ఆది కొండార్, జయ జయ దేవి, ఏరు మయిల్ ఏరి, భ్రభూ గణపతి మల్లారి, థిల్లానా, కాళీ కీర్తన, శ్రీమన్నారాయణ నాధ విందు కలతి మొదలగు పాటలకు జరిలయ డ్యాన్స్ అకాడమీ, తిరువెర్కాడుకి చెందిన గురువులు నట్టియ కళైమణి, నట్టువంగ కళైమణి, పి.పుష్పరాణి తులసీరామన్ నాట్యగురువులుగా వచ్చి తమ భరతనాట్యం నృత్య శైలిలో నర్తించి అందరిని అలరించారు. అలరించిన చిన్నారీ కళాకారులకు శిల్పారామం పరిపాలన అధికారి (ఏవో) బి.సుధాకర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమం శిల్పారామం ఫీల్డ్ సూపర్వైజర్ సూర్యతేజు, ఏఈ రాధాకృష్ణ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.

పీజీఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తిరుపతి: ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సెప్టెంబర్ 29 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర–చిత్తూరు: భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఐ ఏఐవైఎఫ్ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ 13 సంవత్సరాల వయసులో మహాత్మా గాంధీ చేపట్టిన సహాయకరణ ఉద్యమంలో పాల్గొన్న విప్లవ వీరుడు భగత్ సింగ్ 20 సంవత్సరాల్లో వయసులో బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన యోధుడు ని, 23 సంవత్సరాల వయసులో భారతదేశానికి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశంలో విప్లవం రగిలించిన వీరుడు భగత్ సింగ్ భారతదేశ దాస్య సుఖాల నుండి విడిపించి ప్రాణ త్యాగాలు చేసిన విప్లవ వీరుడు నీ చెప్పారు. బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో పొగ బాంబువేసి నిరసన తెలియజేసి పారిపోకుండా తమ నిరసనను తెలియజేసిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వంలో భారత దేశ స్వాతంత్ర్యం కోసం 23 వయసులో ఉరికంభం ముద్దాడి ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి.సి. గోపీనాథ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రమాదేవి, ఏఐవైఎఫ్ నాయకులు హెచ్. బాలాజీ రావు, పి.రఘు పాల్గొన్నారు.

మహా చండి అవతారంతో నైనేరమ్మ

విశాలాంధ్ర–కార్వేటినగరం: మండల పరిధిలోని డేరా కండ్రి గ గ్రామంలో దేవీ నవరాత్రులలో భాగంగా ఆదివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం మహా చండీ అవతారంతో అమ్మవారిని ఏర్పాటు చేసి భక్తులకు కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా బి వెంకటేశ్వర్లు, బి జ్యోతి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్ర కేశవులు, భారతి దంపతులు, బి గోపి, కె భాస్కర్, కే వాసు, కే లీలా కృష్ణ పి వెంకటేష్ కానిస్టేబుల్, ఎన్.సుబ్రహ్మణ్యం ఆలయ ధర్మకర్త బుర్ర ఆనందుడు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

దశరథాచారికి టూరిజం ఎక్సలెంట్ అవార్డు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తికి చెందిన డాక్టర్ గుమ్మిడిపూడి దశరథాచారికి ఏపీ టూరిజం ఎక్సలెంటు అవార్డు ప్రదానం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ అవార్డును గుమ్మిడిపూడి దశరథాచారికి అందజేశారు. నాలుగు దశాబ్దాలుగా గుమ్మిడిపూడి దశరథాచారి హస్తకళలకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈయనకు ఈ అవార్డు ఇచ్చారు.

మహా చండీ దేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ

విశాలాంధ్ర–చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఆదివారం మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు పూజ లో పాల్గొన్న ఉబయ దారులకు ఆలయ ఈవో ఏకాంబరం శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది భక్తాదులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మగోశాల అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర–చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ గోశాలకు లక్ష రూపాయలు విరాళంగా బెంగళూరుకు చెందిన వస్కోట రంజిత్ దంపతులు ఆలయ ఈవో ఏకాంబరం చెక్కును అందజేశారుత ప్రతి ఏటా గోశాల అభివృద్ధికి విరాళాలు అందజేస్తున్నట్లు తెలిపారు ఆలయ సాంప్రదాయ ప్రకారం రంజిత్ కుటుంబ సభ్యులకు చాలువతోసత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

- ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకుని ఎంజీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం రన్ శ్రీకాళహస్తి రన్ (3కే రన్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్టీవో భానుప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పరుగు, నిత్యం నడకతో ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. ఎంజీఎం ఆస్పత్రి వారు 3కే రన్ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ పరుగులో ప్రజలను భాగస్వామ్యం చేసినందుకు ఎంజీఎం ఆస్పత్రి వారిని ఆయన అభినందించారు. ఇక పురపాలక కమిషనరు భవానీప్రసాద్ మాట్లాడుతూ... శ్రీకాళహస్తి ప్రజలకు ఆరోగ్యం గురించి అవగాహన కల్పిస్తూ ఈ 3కే రన్‌లో అందరిని భాగస్వాములను చేయడం హర్షణీయమన్నారు. ఎంజీఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ... ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగేళ్లుగా తమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ రన్ శ్రీకాళహస్తి రన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఎంజీఎం ఆస్పత్రిలో గుండె సంబంధిత ఓపీ పూర్తి ఉచితంగా చూస్తారని... ఈ నెల 28,29,30 తేదీలలో 50శాతం రాయితీతో ఈసీజీ, 2డీ ఎకో, ట్రెడ్ మిల్ పరీక్షలు చేస్తారని...ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరుకున్నారు. ప్రజలు ముందు జాగ్రత్తగా వ్యాయామం చేస్తూ అందరు ఆరోగ్యంగా ఉండాలని ఈ రన్ శ్రీకాళహస్తి రన్ ముఖ్య ఉద్దేశ్యమని గుడ్లూరు మయూర్ తెలిపారు.

బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర–చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఆదివారం ఉదయం కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించారు ఆలయ ఈవో ఏకాంబరం సాంప్రదాయ ప్రకారం చాలువతో సత్కరించి ప్రసాదాలు అమ్మవారి ప్రతిమ గల ఫోటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొట్టే సాయికి ఘనసత్కారం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్‌గా అవకాశం వచ్చిన కొట్టే సాయిని ఆదివారం శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు సంఘం అధ్యక్షులు ఉప్పు కృష్ణయ్య ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ చిన్నవయసులో కొట్టే సాయిప్రసాద్‌కు ముక్కంటి ఆలయ చైర్మన్ పదవి దక్కడం సంతోషకరమన్నారు. మహిళలంటే ఎంతో గౌరవం కలిగిన వాడన్నారు. దేవునిపై భక్తి కలిగిన కొట్టే సాయికి అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

మహాలక్ష్మి అవతారంలో బంగారమ్మ

విశాలాంధ్ర–కార్వేటినగరం: కార్వేటి నగరంలోని ప్రసిద్ధి గాంచిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ఆదివారం ఉదయం ప్రత్యేక అబిషేకాలు నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ప్రత్యేక పుష్పాలను అలంకరించి అమ్మవారిని భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు అనంతరం అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనభాగం ఏర్పాటు చేశారు. ఉభయ దారులుగా ఎన్ మధు ఎన్ రవి రెడ్డి వ్యవహరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ చేతుల మీదుగా ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో 18 మందికి రూ.11,33,688 విలువ చెక్కులను బొజ్జల బృందమ్మ అందజేశారు. లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేయడంతో వారు బొజ్జల బృందమ్మకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ క్లస్టర్ ఇన్చార్జులు పేట బాలాజీ, గాదిపాకల గోపీనాథ్, షాకీరాలీ, అస్మత్, ఖాదర్ బాషా, షఫీ, సీఎస్ మస్తాన్, హిమత్, రాంబాబు, బాబు, రామ్మూర్తి, ఢిల్లీబాబు, రాకేష్, వివేక్, వెంకటేష్ చౌదరి, వంకాయల సిద్దులయ్య, సుమతమ్మ, మీర్జా, బాబురెడ్డి, నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం, శివకుమార్, అనూష, సునీత, డీవీ నారాయణ, దుర్గాప్రసాద్, వినయ్, హేమంత్ కుమార్, గుర్రప్పశెట్టి, అనితమ్మ, మురళి, ఎమ్మెస్ రెడ్డి, మల్లీశ్వరమ్మ, గుత్తా విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే సాయం

ఇంటి వద్దకే సీఎం సహాయనిధి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధిని ఆపదలో ఉన్నవారికి ఇప్పిస్తున్నారు. దీంతో పలువురు ఆయనను కొనియాడుతున్నారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఆదివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బృందమ్మ పలువురికి ఇంటి వద్దకే సీఎం సహాయనిధిని అందజేశారు. కొంతమంది ఆనారోగ్యంతో బాధపడుతున్న వారు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డికి తెలపగా ఆయన సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సీఎం సహాయానిధిని విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదివారం ఎమ్మెల్యే సూచనలతో ఆయన తల్లి బృందమ్మ బాదితుల ఇంటి వద్దకే వెళ్లి సీఎం సహాయనిధిని అందజేశారు. మొత్తం 18 మందికి రూ.11,33,688నగదు సంబంధిత చెక్కులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సంవత్సరకాలంలో 207మంది బాధితులకు రూ. 2,29,31,146 అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యకుడు విజయకుమార్, నాయకులు పేట బాలాజీ, గాదిపాకుల గోపీనాథ్, షాకీరాలీ, అస్మత్, బాదరాబాషా, షఫీ, మస్తాన్, డిల్లీబాబు, అనూష్, సునీత, డీవీ నారాయణ, దుర్గాప్రసాద్ తదితరులు, వంకాయల సిద్దులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వర్గీయ పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సంపూర్ణ సహకారంతో స్థానిక బాలాజీ నగర్ లోని ప్రగతి కార్యాలయం నందు విజయాలను అందించే దసరా పండుగను ఆనందంగా గడుపుకోవాలన్న సదుద్దేశంతో నిరుపేదలైన 15 కుటుంబాలకు 18 రకాల ఫల సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ లైఫ్ టైం ప్రాజెక్ట్ గా ప్రగతి సేవా సంస్థ ద్వారా పొణకా మల్లికార్జున్ రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, పనుల ఒత్తిడి వలన తాను ఈ కార్యక్రమంలో పాల్గొనలేక పోయినా మంచి కనపడితే చాలు మనిషి కనపడనక్కర్లేదు అన్నట్లుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, టీచర్ మామడూరు రాధయ్య వాచ్ షాప్ రాము కుమార్ నాయుడు, నాగరాజు డివిఎంసి, సభ్యుడు వెంకటేశ్వర్లు పోతిరెడ్డి పెంచలయ్య సంచి ముని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న ఉత్తరాఖండ్ హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయక స్వామివారిని ఉత్తరాఖండ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ మహెర కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని ఆలయ ఏఈఓ రవీంద్రబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్సై నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ మండల మహాసభ విజయవంతం

విశాలాంధ్ర-వెంకటగిరి: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వెంకటగిరి మండల ఎనిమిదవ మహాసభలు ఆదివారం ఉదయం 10 గంటలకు వెంకటగిరి టౌన్ ఎస్వీ నరసింహులు ఇంటిదగ్గర చంద్రారెడ్డి అధ్యక్ష తన మహాసభ జరిగినది. మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ వెంకటగిరి ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి వ్యవసాయ భూములు వన సంరక్షణ సమితులు ఇళ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందని తెలిపారు ఇంకా వెంకటగిరి ప్రాంతంలో ప్రజాసంఘాలను వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం యువజన సంఘం విద్యార్థి సంఘం మహిళా సంఘం ఏర్పాటు చేసి ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాటం సాగించాలని మహాసభకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పి.బాలకృష్ణ గారుమాట్లాడుతూ వెంకటగిరిలో గత 30 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసి ప్రజా సమస్యలను పరిష్కారంలో ముందుండి సాధించి పెట్టడం జరిగిందని భూమి కోస భుక్తి కోసంకోసం సామాజిక న్యాయం కోసం సమానత్వం కోసం దున్నేవానికి భూమి కావాలని సిపిఐ గత 100 సంవత్సరాలు నుండి పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాలు భూ పంపిణీ చేయటం అనేక వ్యవసాయ కూలీ లురైతులు గా మార్పు చెందారని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్ పట్టణ కార్యదర్శి డక్కిలి శివకుమార్ వ్యవసాయ కార్మికుల సంఘం నాయకులు పాల్గొ కచేపల్లి అంకయ్య పాల్గొన్నారు ఈ మహాసభ అనంతరం 9 మందితో నూతన సమితి ఎన్నుకోవడం జరిగింది. ఎస్వీ నరసింహులు చంద్రారెడ్డి కృష్ణారెడ్డి బాబు కస్తూరి రాజా రమణయ్య వెర్రి నాగరాజు ముదిముక్కల గోపాలయ్య పరమాల స్వర్ణ వీరిని ఏకైకంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా ఎస్వీ నరసింహులు, మండల సహాయ కార్యదర్శిగా ఎస్ఎస్ చంద్ర రెడ్డి ఎన్నికయ్యారు.

పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం పరిధిలోని పనపాకం పంచాయతీ గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు కర్మక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబసభ్యులు. ఆయన పార్టీకి ఎనలేని సేవలు చేశారని ఆయన లేని లోటు తీర్చలేమని అన్నారు. స్థానిక కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలుతో కలసి డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. పల్లినేని శుభశ్వీకరణ కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు స్థానికులు పెద్దయెత్తున పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

అమ్మవారి భక్తులకు అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన గరుడసేవకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. అలాగే తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయనికి కూడా భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ఈ సందర్బంగా భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని తిరుచానూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుచానూరు టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి, సీనియర్ నాయకులు శివప్రసాద్ (డిస్కో శివ) రాజేంద్రరాయల్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం అందించి సేవాస్ఫూర్తిని ప్రదర్శించారు. భక్తులు కూడా టీడీపీ నాయకులు చేపట్టిన సేవా కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హరిరామ్ రెడ్డి, దామ సాయి రాయల్, వాసు, దిలీప్ రాయల్, జీవన్, జైకృష్ణ, యుగంధర్, సూర్య, పాండ్యన్, దామినేడు రమేష్, శ్రీదర్, వంశీ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

పులివర్తి హరిహర చౌదరి 11వ నెల విస్తర

విశాలాంధ్ర-చంద్రగిరి: పులివర్తి హరిహర చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి పులివర్తి సుధారెడ్డి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. చంద్రగిరి మండలం పరిధిలోని కందులవారిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు పులివర్తి హరిహర చౌదరి 11వ నెల విస్తర కార్యక్రమం నిర్వహించారు. కందులవారిపల్లి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. హరిహర చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి పులివర్తి సుధా రెడ్డి ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణ శివారు ప్రాంతం రాజీవ్ నగర్‌లో ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో భూ అక్రమణా దారులు సర్వేనెంబర్ 368 ఎల్ బ్లాక్ ప్లాట్ నెంబర్ 69, 70లో భూమిని ఆక్రమించి నీళ్ల బోరు వేస్తుండడంతో అక్కడున్న వారు తాసిల్దార్ కు సమాచారం ఇవ్వడంతో తాసిల్దారు జనార్దన్ రాజు డిప్యూటీ తాసిల్దారు జగన్మోహన్ ఆదేశాల మేరకు వీఆర్వో సుబ్బరాజు అక్కడికి చేరుకొని భూ అక్రమదారులను హెచ్చరించి పంపివేశారు. ఈసందర్భంగా తాసిల్దారు మాట్లాడుతూ రాజీవ్ నగర్ లో కానీ ఎక్కడైనా సరే ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలకు ఉపక్ర మిస్తామని హెచ్చరించారు. రాజీవ్ నగర్ భూ అక్రమణలు జరుగుతున్నాయని సమాచారం అందించిన వెంటనే ఆక్రమణను అడ్డుకున్న రెవెన్యూ అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

ఆందోళన పడొద్దు.. అండగా ఉంటా

వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నేదురుమల్లి భరోసా

విశాలాంధ్ర-వెంకటగిరి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేణులు కూటమి ప్రభుత్వం నాయకులు చేస్తున్న అరాచకాలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి కార్యకర్తలకు నాయకులకు పార్టీ అండగా నిలవనున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసంలో ఆదివారం రామ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలు చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులతో సమీక్షించారు. కుటుంబ ప్రభుత్వం చేస్తున్న పరిపాలన పట్ల రాష్ట్రంలో ఇప్పటికే వ్యతిరేకత ఆరంభమైనట్లు తెలిపారు. 2027 వ సంవత్సరంలో జరగబోవు జెమిలి ఎన్నికల్లో మన వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడ దిన్నారా అవుతున్న ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పథకాల అమలులో వైఎస్ఆర్‌సీపీ రేకెత్తించడంతో తల్లికి వందనం, ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ప్రభుత్వం అమలు పరచడం మర్చిపోయి వైయస్సార్సిపి శ్రేణులు నాయకులను ఇబ్బందులకు గురి చేసి అక్రమ కేసులు బనాయించి పైసాచి కానందాన్ని పొందుతుందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా కార్యకర్తలు నాయకులు భయపడే ప్రసక్తే లేదని వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలియజేశారు. ఇకనైనా కూటమి నేతలు బుద్ధి మార్చుకుని ప్రజలకు మేలు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.

విద్యతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ప్రగతి స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త చంద్రశేఖర్ అన్నారు. శ్రీకాళహస్తి మండలం ఎర్రంరెడ్డిపల్లి, ఓబులాయపల్లి గ్రామాల్లో ఆదివారం ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల బాలికలకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లందరూ బడిలో ఉండాలన్నారు. ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధతో నేర్చుకోవాలన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూనలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. అనంతరం వాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మధుర మీనాక్షి దేవిగా చౌడేశ్వరి దేవి

విశాలాంధ్ర-పుంగనూరు: విజయదశమి ఉత్సవాలలో భాగం గా ఆదివారం శక్తిరూపిణి శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి అలంకరణలో శ్రీ చౌడేశ్వరి దేవి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయం లో వేద పారాయణం వేదిక అర్చన అభిషేకము నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ఉషశ్రీ దంపతులు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆదిత్య హృదయ హెూమము, ఆదిత్య నామావళి నిర్వహించారు అనంతరం అమ్మవారి మూలవిరాట్ కు పంచ తీర్థాలు పంచగవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని సహస్రభూషణ అలంకరణలతో మధురలో వెలసిన శ్రీ సుందరేశ్వర స్వామి సతీమణి శ్రీ మధుర మీనాక్షి రూపంలో అలంకరించి మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలలో పాల్గొన్న భక్తులకు ఎన్వీఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి సభ్యుల సారథ్యంలో అన్నదానం నిర్వహించబడింది. సాయంత్రం ఎన్వీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్వీఆర్ వేదిక వద్ద ఈటీవీ జబర్దస్త్ టీం వినోదిని సభ్యులచే వినోదాత్మకమైన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. టీం సభ్యులు శాంత కుమార్, సునామి సుధాకర్, నెమలి రాజు మొదలైన వారిచే పలు స్కిట్లు ప్రదర్శించబడ్డాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళా భక్తులు శ్రీ మధుర మీనాక్షి రూపంలో అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలలో చౌడేశ్వరి దేవి ట్రస్ట్ సభ్యులు మరియు చదల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చైర్మన్ దృష్టికి రైతుల సమస్యలు

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతి జిల్లా డక్కిలి మండలం ఆల్తురుపాడు పిఎసిఎస్ చైర్మన్ కాసరం చైతన్య రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని ఆయన నివాసంలో ఆదివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం డక్కిలి మండలం ఆల్తురుపాడు పిఎసిఎస్ పరిధిలో రైతులకు అవసరమయ్యే వివిధ రకాల సదుపాయాలు పనిముట్లు, ఎరువులు, ఇతర సమస్యలతోపాటు సంఘం అభివృద్ధి దిశగా పలు సమస్యలను జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనంజయ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలను సూచించాలని కోరారు. రైతు సమస్యలపై సానుకూలంగా స్పందించిన మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆల్తురుపాడు పిఎసిఎస్ చైర్మన్ కాసరం చైతన్య రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆల్తురుపాడు పిఎసిఎస్ చైర్మన్ కాసరం చైతన్య రెడ్డి మాట్లాడుతూ తమ సంఘ పరిధిలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని. ఆల్తూరుపాడు పిఎసిఎస్ రైతులకు తెలియజేశారు.

తాగునీరు ఇవ్వాలని ఖాళీ బిందెలతో నిరసన

విశాలాంధ్ర-పుంగనూరు: మున్సిపల్ పరిధిలోని జగనన్న కాలనీలో నివసిస్తున్న ప్రజలు ఖాళీ బిందెలకు తాగునీరు ఇవ్వాలని కోరుతూ ముంబై చెన్నై హైవే రోడ్డుపై ఆదివారం రోజున నిరసన తెలిపారు ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ గత 20 రోజులుగా త్రాగునీరు రావట్లేదని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళుతున్న ఏ విధమైన సహాయం చేయట్లేదు అన్నారు చూసి చూడన విధంగా మాపై వివక్ష చూపుతో కమిషనర్ మమ్మల్ని తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా మా ప్రాంతంలో గురువు నీటి కాలువలు గాని రోడ్లు గాని శుభ్రం చేయలేదన్నారు పారిశుద్ధ పనులు ఏ మాత్రం చేయకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. వీధిలైట్లు కూడా మా ప్రాంతంలో లేవని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మాకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయగలరని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో జగనన్న కాలనీ వాసులు పాల్గొన్నారు.

పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్‌కు సన్మానం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్ గా ఎన్నికైన కె. రాజన్నను, డైరెక్టర్ ఎం.శంకరప్పను ఆదివారం వాల్మీకి సంఘ నేతలు కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఇద్దరికీ శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ఇద్దరికీ నామినేటెడ్ పదవులు లభించడం హర్షదాయకమన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, పలమనేరు ఎమ్మెల్యే ఎన్. అమర్నాథ్ రెడ్డికి వాల్మీకి సామాజిక వర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ రాష్ట్ర నాయకులు ఎల్.భాస్కర్, అద్దాల నాగరాజు, నియోజకవర్గ నాయకులు రొంట కుంట్ల నరసింహులు, బొమ్మనపల్లి మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీ మ్యాంగో రిసార్ట్‌కు 'ఉత్తమ థీమ్-బేస్డ్ రిసార్ట్' అవార్డు

విశాలాంధ్ర-సత్యవేడు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక రంగం ఎంపిక చేసిన 2024-25 పర్యాటక ఎక్సలెన్సీ అవార్డులలో 'ఉత్తమ థీమ్-బేస్డ్ రిసార్ట్' అవార్డును శ్రీసిటీ మ్యాంగో రిసార్ట్ అందుకుంది. ఇక్కడ అమలుచేస్తున్న స్థిరమైన, ఆకర్షణీయమైన ఆతిధ్య సేవలకు గాను ఈ గుర్తింపు దక్కింది. శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం-2025 వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు, పర్యాటక శాఖ మంత్రి కె.దుర్గేష్, సీనియర్ ప్రభుత్వ అధికారులు హాజరైన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. మాంగో రిసార్ట్ తరుపున రిసార్ట్ జనరల్ మేనేజర్ వై.శ్రీనివాసరావు ఈ గౌరవాన్ని స్వీకరించారు. శ్రీసిటీలోని సుందర సువిశాల ప్రాంతంలో ఉన్న మ్యాంగో రిసార్ట్ 20 లగ్జరీ కాటేజీలు, 10 సాధారణ గదులను కలిగివుంది. ఇక్కడ బస చేసే అతిథులు మంచి ప్రకృతిని వీక్షించడంతో పాటు కయాకింగ్, ట్రెక్కింగ్, సైక్లింగ్,పక్షులను వీక్షించడం వంటి వివిధ రకాల కార్యకలాపాలను ఆస్వాదించవచ్చు. ఇక్కడ గ్లోబల్ కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన పలు రకాల అంతర్జాతీయ వంటకాలు అందుబాటులో ఉంటాయి. కాగా వరుసగా రెండవ ఏడాది శ్రీసిటీ మ్యాంగో రిసార్ట్ కు రాష్ట్ర ప్రభుత్వ పర్యాటకరంగ ఉత్తమ అవార్డులు దక్కడం, ఆతిధ్య సేవల రంగంలో దీని నిబద్ధతను చాటుతుంది.

భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకులు సునీల్, ఇన్సాఫ్ నాయకులు జమాలుల్లా పేర్కొన్నారు. భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ ఉరికంబాన్ని కూడా లెక్క చేయకుండా దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అని కొనియాడారు. భారతమాతకు దాస్య విముక్తి కలిగించే పోరాటంలో తెల్ల వాడి గుండెలను చీల్చి చెండాడిన వీరుడని కొనియాడారు.నేటి పాలకులు స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తికి విగాథం కలిగిస్తూ ఈ దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ నూటికి 90 శాతం మంది ప్రజలను పేదరికంలోకి నెట్టివేసే విధానాలు అవలంబిస్తున్నారని వారు ఆరోపించారు. కులమత, ప్రాంత రాజకీయాలు పెరిగిపోయాయని, ఈ రాజకీయాల వల్ల యువత పెడదారి పడుతున్నారని, అందుకే స్వచ్ఛమైన రాజకీయాల కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల కోసం కొట్లాడేందుకు యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.యువత భగత్ సింగ్ ను ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు యశ్వంత్, ఏ.ఐ.వై.ఎఫ్ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున, వెంకటేష్, మోహన్, దుర్గా, ప్రశాంత్, సాయి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

నిత్య అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం. శ్రీ స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం - 1,00,116 రూపాయలు, మరియు గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం - 1,00,116 రూపాయలు, దాత శివ చంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులు, కడప వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని సూపరింటెండెంట్ వాసు అందజేశారు. ఆలయ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

ఫోటోలతో ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచాలి

నిరసన ర్యాలీలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బాల గురవంబాబు



విశాలాంధ్ర-సత్యవేడు: ఫోటోలతో స్పష్టమైన ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్పై ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాలగురవంబాబు స్పష్టం చేశారు. ఆదివారం ఓటర్ల జాబితా అవకతవకలపై సత్యవేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ఓట్ల చోరీకి బిజెపి పాల్పడినట్టు ఆరోపించారు. ఇందులో భాగంగానే ప్రజల ఓట్లను దోచుకుని మూడోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చింది అన్నారు. ఈ నేపథ్యంలోనే ఓటర్ల జాబితాలో లేని ఓట్లను ఉన్నట్లుగా, ఉన్న ఓట్లను తొలగించడం వల్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయి అన్నారు. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్ పారదర్శంగా వ్యవహరించాలన్నారు. ప్రజలకు జవాబుదారుగా ఉండాల్సింది తప్ప అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు కొమ్ము కాయకూడదన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దిష్ట చర్యలను చేపట్టాలన్నారు. అంతకుముునుపు పట్టణంలోని శ్రీకాళహస్తి మార్గం సాయిబాబా గుడి నుంచి ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు గాంధీ విగ్రహం వరకు చేరుకుంది. అక్కడ కాంగ్రెస్ నాయకులు మానవహారం ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు బాలరాజ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తడ బాబు, జిల్లా సెక్రెటరీ మాణిక్యం, ఇళయరాజా, పట్టణ అధ్యక్షులు అంబేద్కర్, గూడూరు ఇన్చార్జ్ భాస్కర్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస గౌడ్, నాగలాపురం మండల అధ్యక్షులు షణ్ముగం, తడ మండలాధ్యక్షులు ఆంబకం భాస్కర్, యూత్ ప్రెసిడెంట్ తమిళ్ అర్సన్, మనీ గండన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠానికి ఉచిత బస్సు ఏర్పాటుచేసిన ఏపీపీ

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి నుంచి కడప జిల్లా బ్రహ్మంగారి మఠానికి ఉచిత బస్సును ఆదివారం ఏర్పాటు చేశారు. వెంకటగిరి నుంచి భక్త బృందాన్ని బ్రహ్మంగారి సజీవ సమాధి అయిన మఠ ప్రాంగణాన్ని దర్శించి శ్రీ శ్రీ విరజానంద స్వామి వారి దివ్య ఆశీస్సులు పొంది మరియు బ్రహ్మంగారిమఠం వెలసి ఉన్న శ్రీ శ్రీ కనుమ పోలేరమ్మని దర్శించుకుని శ్రీ శ్రీఆచాలనందస్వామి ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమాన్నిదిగ్విజంగా నిర్వహించిన వెంకటగిరి భక్త బృందం. ఇక ఉచిత బస్సును ఏర్పాటు చేసిన ప్రకృతి కుమార్‌కి భక్తులందరూ అభినందన తెలియపరిచారు.

మహాకవి గుర్రం జాషువాను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వరనాయుడు

విశాలాంధ్ర-చిత్తూరు: నేటి తరం సాహితీవేత్తలు నవ సమాజ నిర్మాణ స్ఫూర్తిప్రదాత, మహాకవి గుర్రం జాషువాను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జగదీశ్వరనాయుడు సూచించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ శ్రేణుల సేవా పక్షోత్సవాల్లో భాగంగా చిత్తూరు ఉత్తర మండల బిజెపి అధ్యక్షులు లితీష్ చిన్ని ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక దొడ్డిపల్లి శ్రీ సప్తకనికల అమ్మవార్ల ఆలయం నుంచి మురుకంబట్టులోని వినాయక స్వామి ఆలయం వరకు భారీ ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినాయక స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రముఖ మహాకవి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్రమంలోనే తెలుగు సాహిత్యానికి విశేష సేవలందిస్తున్న పలువురు కవులను రచయితలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు మాట్లాడుతూ తన కలాన్ని ఆయుధంగా మార్చి సామాజిక రుగ్మతలపై పోరాడిన విశ్వనరుడు గుర్రం జాషువా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, రాజ్యసభ మాజీ సభ్యురాలు దుర్గ రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఎన్వీ వెంకటేశ్వరచౌదరి, బిజెపి సీనియర్ నాయకులు కొల్లా చిట్టిబాబు, డాక్టర్ బాబు, రవికుమార్, మోహన్ నాయుడు, జీ షణ్ముగం, సురేష్, గోకుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎంట్రీ లెవెల్ అంపైర్స్, స్కోరర్స్ శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-తిరుపతి: గత రెండు రోజులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా సీనియర్ క్రికెటర్ల ఉపాధి కల్పనలో భాగంగా చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంట్రీ లెవెల్ అంపైర్స్, స్కోరర్స్ శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఇందులో జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని శిక్షణ పొందారు. ఈ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు త్వరలో పరీక్షలు నిర్వహించనున్నట్లు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఏసిఏ జాయింట్ సెక్రెటరీ విజయకుమార్(క్రికెట్ విజయ్) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో శిక్షణ పొందడం వలన రానున్న క్వాలిఫైడ్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రవి, కోశాధికారి గిరి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, సభ్యులు మురళి యాదవ్, కోలా హరిప్రసాద్, దివాకర్, రవి, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, శివప్రసాద్, రమణ, ప్రకాష్, కోచ్ లు సునీల్, క్వాలిఫైడ్ అంపైర్స్ సుదర్శన్,అన్సర్ ఖాన్, అకుల్ అన్నా,రామకృష్ణ, హషన్నావల్లి, కిరణ్, ఉదయ్, అకీబ్ తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పూతల పట్టు: పూతలపట్టు నియోజకవర్గం మండలం. శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపరిటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్సై నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హస్త కళలకు దేశవ్యాప్త గుర్తింపు

చేనేత అభివృద్ధికి కృషి చేస్తాం

పసుపులేటి హరిప్రసాద్

విశాలాంధ్ర- పుత్తూరు : ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కళాకారులకు జీవనోపాధి కల్పించేందుకు, హస్త కళల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర చేనేత హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు.ఆదివారం పుత్తూరు మండలం తోరూరు గ్రామంలో ఎంపీఎస్ ఆర్ట్స్ క్రాఫ్స్‌లో జరుగుతున్న హస్త కళాఖండాల తయారీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు తోరూరు హస్త కళల బృందం ఘన స్వాగతం పలికింది.హరిప్రసాద్ మాట్లాడుతూ "ఇక్కడి కళాకారులు చెక్కతో తయారు చేస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి దేవి విగ్రహాలు, దేవతామూర్తుల ప్రతిమలు, చిన్నచిన్న బొమ్మలు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాయి. ఇక్కడి కళాఖండాలు ప్రధానమంత్రివరకు వెళ్లాయి. వ్యక్తిగతంగా ఎదగడం కంటే పదివందల మందికి ఉపాధి కల్పించడం దేశసేవ" అని అన్నారు.హస్త కళల ప్రావీణ్యాన్ని దేశవ్యాప్తంగా చాటి చెబుతున్న ఎంపీఎస్ ఆర్ట్స్ క్రాఫ్స్ నిర్వాహకులు వంశీకృష్ణ, వపన్ కృష్ణలను ఆయన అభినందించారు.ఇకపై కొయ్య బొమ్మల తయారీకి, హస్త కళల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో మాట్లాడి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మెరుపుల మహేష్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

జాషువా సాహిత్యాన్ని

నేటి తరానికి పరిచయం చేయాలి

: తులసినాథం నాయుడు

విశాలాంధ్ర-గంగవరం: గుర్రం జాషువా సాహిత్యాన్ని నేటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి.తులసినాథం నాయుడు అన్నారు. ఆదివారం కళామందిరంలో గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు కంటే కవి గొప్పవాడని చాటిన ధీశాలి కవి కోకిల గుర్రం జాషువా అన్నారు. విశ్వనరుడిగా, నవయుగ కవి చక్రవర్తిగా కీర్తి గడించిన జాషువాను భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందన్నారు. చిత్కారాలు పొందిన చోటనే సత్కారాలు పొందే స్థాయికి ఎదగాలన్న స్ఫూర్తిని నేటి యువత జాషువా జీవితం నుండి పొందాలన్నారు. ఆయన రచనలు గబ్బిలం, ఫిరదౌసి, నేతాజీ, బాపూజీ, శిశువు,క్రీస్తు చరిత్ర,నాకథ, తెలుగు తల్లి, భీష్ముడు, ముంతాజ్ మహల్, కాందిశీకుడు మొదలైనవి బాగా ప్రాచుర్యం పొందాయన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గంగవరం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు భాషకు, సాహిత్యానికి తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు,పుష్ప లు చేస్తున్న సేవ ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో దామోదరం నాయుడు, చంద్రశేఖరయ్య, కుమారి,భార్గవి,సాహిత్య,రూప, జమున, మహావిష్ణు,సస్థ కార్యదర్శి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ దేవి అలంకారంలో మరగదాంభికా అమ్మవారు

విశాలాంధ్ర-పూతల పట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాలమండలం. శ్రీ స్వామివారి అనుబంధం దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఈరోజు ఏడవ రోజు అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన మరగదాంభికా అమ్మవారు, తరువాత రాత్రి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు

హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర ట్రెజరర్ పిబి బాలసుబ్రహ్మణ్యం వినతి పత్రం ద్వారా అభ్యర్థించారు. తిరుమల పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం వేణు ,ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు సూచనల మేరకు రాష్ట్ర కోశాధికారి పి. బి. బాలసుబ్రమణ్యం కలిసి వినతి పత్రం అందజేస్తూ సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జీతం తీసుకుంటున్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కు తల్లికి వందనం పథకం వర్తింప చేస్తున్నారని కనీస వేతనానికి నోచుకోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం తల్లికి వందనం పథకం నిలిపివేయడం జరిగిందని న్యాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ అభ్యర్థనను పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు.తమ సమస్యలు పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

శ్రీ బళ్లారి కనకదుర్గమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర -పూతలపట్టు పూతలపట్టు మండలం వావిలతోట పంచాయతీ నొచ్చుపల్లి గ్రామంలో ఉన్న శ్రీ బళ్లారి కనకదుర్గమ్మ అమ్మవారికి చిత్తురు జిల్లా టీడీపీ నేత గంగారపు గోపి సతీమని తేజశ్రీ. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఘనంగా అమ్మవారికి బాణాసంచా కాల్చారు. అమ్మవారికి గ్రామస్తులు కుంకుమ అర్చనలు జరిపారు.గంగారపు గోపి మాట్లాడుతూ కనకదుర్గమ్మ అమ్మవారు కి ఎప్పుడు లేని విదంగా ఇ సంవత్సరం నుంచి మొదలై ప్రతి సంవత్సరం ఘనంగా అమ్మవారికి నవరాత్రులు జరుపుతామని చెప్పారు.అమ్మవారు కోరికలు కూడా చెప్తారని ఆయన అన్నారు.గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామస్తులు అందరు ఇ పండగను కలిసి కట్టుగా జరుపుకోవాలని అన్నారు.ఇ కార్యక్రమంలో గుడి ధర్మకర్త గజేంద్ర టీడీపీ, నాయకులు నరసింహులు, సింగల్ విండో చైర్మన్ జగనాథం, గ్రామకమిటీ అధ్యేక్షలు మధునాయుడు ,అలాగే టీడీపీ సీనియర్ నాయకులు రామూర్తి నాయుడు ,దేవరాజులు నాయుడు, అలాగే టీడీపీ కార్యకర్తలు నచ్చుపల్లి పేరుమలపల్లి గ్రామప్రజలు అందరు కలిసి కట్టుగా పాల్గొని కనక దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందారు .

సమస్యల పరిష్కారానికి ప్రజా గొంతుకై పోరాడుతాం

విశాలాంధ్ర-వెంకటగిరి: కూటమి ప్రభుత్వానికి రాష్ట్రమంతా వ్యతిరేక పవనాలు ఇస్తున్నాయని ఎన్నికలు వస్తే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఆయన వెంకటగిరి గ్రామశక్తి శక్తి స్వరూపిణి శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వెంకటగిరి మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ ఆటంబాకం శ్రీనివాసులు రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మంచి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని హితో పలికారు. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజా గొంతుకై వైఎస్ఆర్సిపి చేస్తున్న ఉద్యమాల ఫలితంగానే అమ్మ ఒడి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలు నెరవేర్చారన్నారు. వ్యక్తిగత పనుల కారణంగానే జాతరలో అమ్మవారిని దర్శించుకోలేకపోయా.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతల్లో భాగంగా విజయవాడలో ఉండాల్సి రావడంతో జాతరలో పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకోలేకపోయానని నేదురుమల్లి వెల్లడించారు. వైయస్సార్సీపీ హయాంలో వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా తాను ఉన్న కొద్ది కాలంలో అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా అమ్మవారి చలువతో చేసుకోగలిగామని గుర్తు చేశారు వెంకటగిరి పోలేరమ్మ జాతర రాష్ట్ర పండుగ హోదా రావడానికి ఎవరి కృషి ఉందో వెంకటగిరి ప్రాంత ప్రజలందరి.

ప్రజల కొనుగోలు శక్తిని పెంచిన చంద్రబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ తగ్గింపు సంస్కరణల కారణంగా ప్రజల కొనుగోలు శక్తిని సీఎం చంద్రబాబునాయుడు పెంచుతున్నారని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు అన్నారు. ఆదివారం టీడీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు కారణంగా తొలిరోజు సెప్టెంబరు 22న ఏకంగా రూ.11లక్షల కోట్లు విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదయ్యాయన్నారు. ఒకవైపు జీఎస్టీ తగ్గింపు మరోవైపు పండుగల సీజన్ రావడంతో సామాన్యులు పెద్ద స్క్రీన్ టీవీలు, ఏసీలు కొనుక్కుంటున్నారన్నారు. తొలిసారిగా విద్యుత్ ట్రూఅప్ భారాన్ని రూ.923కోట్లు ప్రజలపై భారం తగ్గిస్తున్నారన్నారు. నవంబరు నుంచి వచ్చే ఏడాది అక్టోబరు వరకు యూనిట్‌కు 13పైసలు చొప్పున వెనక్కి ఇచ్చేందుకు నిర్ణయించారన్నారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తామని చెప్పిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. అదే విధంగా విద్యార్థులకు రూ.400కోట్లు ఫీజు రీయింబర్సమెంట్‌ను కూడా విడుదల చేసిందన్నారు. 15నెలల కూటమి పాలనలో ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో కలిపి మొత్తం 4,71,574 ఉద్యోగాలను యువతకు కల్పించదని వివరించారు. ఇక మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయపోస్టులను మంత్రి నారా లోకేష్ కల్పించారన్నారు. ప్రజల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వన్నెకుల క్షత్రియకార్పొరేషన్ డైరెక్టర్ మిస్సల రవి, తంగేళ్లపాళెం పీఏసీఎస్ చైర్మన్ భీమాల భాస్కర్, టీడీప ఈ నాయకులు మునిరాజాయాదవ్, డీవీ నారాయణ, కోట చంద్రశేఖర్, మణి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసమూర్తి, సతీష్ యాదవ్

విశాలాంధ్ర - తిరుపతి : ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్(సిడిసిఏ) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్ గా సీనియర్ అడ్వకేట్ రాజేష్ బాబు వ్యవహరించారు. ఇందులో భాగంగా ఆయన నూతన కమిటీని ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా టి. శ్రీనివాసమూర్తి, సెక్రటరీగా మందపాటి సతీష్ యాదవ్, ట్రెజరర్ గా సీ.జె శివప్రసాద్ ఎన్నిక కాగా వైస్ ప్రెసిడెంట్ గా శ్రీధర్ కుమార్, జాయింట్ సెక్రటరీగా కోలాహరి ఎన్నికయ్యారు. అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వై.మురళి యాదవ్, ఎస్.రవి, డి. వెంకట్ రమణ, డి. దివాకర్, సి. గిరి ప్రకాష్, జి. దివాకర్, బి.రాజేంద్ర, ప్రసాద్ శర్మ, జే.మార్కండేయులు, కే. ప్రకాష్ నాయుడు, ఎస్. ఖాదర్ బాషా, పీ.కే. సత్యశ్రీనివాసన్ లు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసమూర్తి, సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)జాయింట్ సెక్రటరీ, పూర్వపు సిడిసిఏ అధ్యక్షులు విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) ఉమ్మడి చిత్తూరు జిల్లాలలో క్రికెట్ ను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. జిల్లా క్రికెట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అన్ని ఫార్మాట్ లలో జిల్లా జట్లు విజేతలుగా నిలవడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో క్రికెట్ ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతిభ ఉన్న క్రికెట్ క్రీడాకారులకు ఉన్నత భవిష్యత్తు అందించడమే ధ్యేయంగా ముందుకు వెళతామని పేర్కొన్నారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నప్పటికీ సరైన క్రీడా మైదానం లేక ఇబ్బంది పడుతున్నారు. గత కమిటీ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించడమే కాక జిల్లాలో క్రీడా మైదానాల ఏర్పాటుకు అన్ని విధాల కృషి చేస్తామని తెలుపడం జరిగిందన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ తో మాట్లాడి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి క్రీడా మైదానాలు ఉండడం వలన క్రీడాకారులు మరింత గొప్పగా రాణించగలరని, ఉన్నతమైన క్రికెట్ ఆడగలరని, అందుకు తమ కమిటీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.

సురుటుపల్లి ఆలయ

ధర్మకర్తల మండలి చైర్మన్‌గా పద్మనాభరాజు?



విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో అరుణానిధి తీరాన ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా పిచ్చాటూరు మండలం కీలపూడి గ్రామానికి చెందిన పద్మనాభరాజు నియమితులయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.ఇంతకు మునుపు ఈ ఆలయానికి సత్యవేడు మండలం దాసుకుప్పం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు ఏవీఎం బాలాజీ రెడ్డి ధర్మకర్తల మండలి చైర్మన్గా కొనసాగారు. అయితే గత ఏడాది టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి పదవి కాలం పూర్తి కాకముందే 2024 జూన్లో రాజీనామా చేశారు.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో సురుటు పల్లి ఆలయానికి నూతన ధర్మకర్తల మండలి నియామకం కోసం ఆగస్టు 8వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసి 20 రోజులు పాటు దరఖాస్తులను స్వీకరించారు.అనంతరం సెప్టెంబర్ 4,6, తేదీలలో దేవాదాయ శాఖ అధికారుల బృందం దరఖాస్తులను పరిశీలించారు.ఇందులో దరఖాస్తులు దాఖలు చేసిన ఆశావహుల్లో ప్రధానంగా పిచ్చాటూరు మండలం కీలపూడి గ్రామానికి చెందిన పద్మనాభరాజు, అదే మండలానికి చెందిన ఇళంగోవన్ రెడ్డి,సత్యవేడు మండలానికి చెందిన కృష్ణయ్యయాదవ్,కేవిబి పురం మండలానికి చెందిన రామాంజులునాయుడు ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది.అయితే వీరు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవి ఎలాగైనా దక్కించుకోవడానికి ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగి స్తున్నారు.కానీ వీరిలో టిడిపికి నాటి నుంచి నేటి వరకు అంకితభావంతో పని చేసింది ఎవరు?గత వైసిపి ప్రభుత్వ హయాంలో పార్టీకి వెన్నంటే నడిచింది ఎవరు? వంటి పలు అంశాలను టిడిపి నాయకత్వం పరిశీలించే అవకాశాలు లేకపోలేదు.అయితే పిచ్చాటూరు మండలం కీలపూడి గ్రామానికి చెందిన పద్మనాభరాజు టిడిపి పార్టీకి వీర విధేయతగా ఉండడం,గత మూడు దశాబ్దాలుగా టిడిపి పక్షాన సర్పంచ్గా గెలిపించుకోవడంలో కీలకపాత్ర పోషించడం,గతంలో తన సతీమణి మధుబాలను ఎంపీపీగా గెలిపించుకొని సేవలందించడం వంటి పలు అంశాలు పద్మనాభరాజుకు కలిసొచ్చేదిగా రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.సురుటుపల్లి ఆలయానికి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ధర్మకర్తల మండలి చైర్మన్గా ఏడుగురు సేవలు అందించారు.ఈ నేపథ్యంలో తాజాగా ఎనిమిదవ ట్రస్ట్ బోర్డ్ నియామకంలో ఆలయ చైర్మన్గా పద్మనాభరాజు నియమితులయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించి మరో నాలుగు ఐదు రోజుల్లోనే ఉత్తర్వులు వెలువడుతుందని సమాచారం.

పల్లకీపై మోహినీ అవతారంలో శ్రీకల్యాణ వెంకన్న

గరుడోత్సవంకు పట్టువస్త్రాలు సమర్పణ

ఘనంగా నూతన గొడుగుల ఊరేగింపు

ఆకట్టుకున్న కళాకారులు, భజన బృందాలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజు ఆదివారం ఉదయం స్వామివారు మోహినీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పల్లకీపై మోహినీ అవతారం ధరించిన శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామి వారి రూపాన్ని చూసి భక్తులు పులకించి పోయారు. దేవతలు, రాక్షసులు క్షీరసాగరం మథించి, అమృతం దక్కగా మాకు.. మా కని మథనపడేవేళ దుష్టుల్ని శిక్షించడానికి, శిష్టుల్ని రక్షించడానికి అతిలోకమోహనమైన కన్యరూపం ధరించి దేవతలకు అమృతప్రదానం చేసిన జగన్మోహరూపమే మోహినీ అవతారం.అలా స్వామి మోహిని అవతారంలో భక్తులను కనువిందు చేశారు. పల్లకీ ఉత్సవానికి తిరుపతి రూరల్ మండలం నుంచి దుర్గసముద్రం, కేసీపేట, చిగురువాడ, వేదాంతపురం, పాతకాల్వ, పైడిపల్లి, రామానుజపల్లికి చెందిన భక్తులు సారె తీసుకువచ్చి స్వామి వారికి సమర్పించారు. బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన ఆదివారం రాత్రి స్వామి వారు గరుడవాహనంపై విహరించారు. ఈ గరుడవాహనంకు ఉదయం 11 గంటలకు పేరూరు గ్రామం నుంచి పట్టువస్త్రాలు, గజమాల తీసుకువచ్చి సమర్పించారు. అలాగే తుమ్మలగుంట గ్రామానికి చెందిన చెంచు రెడ్డి కుటుంబీ కులు మేల్‌చాట్‌వస్త్రాలు, కొత్త గొడుగులను అంద జేశారు. అంతకుముందు కొత్త గొడుగులను గ్రామంలో ఊరేగిం పుగా తీసుకువచ్చి ఆలయం వద్ద అందజేశారు. ప్రతి ఏటా గరుడ సేవకు గొడుగులను అందించే చెంచరెడ్డి కుటుంబీకులకు ఆలయ ధర్మకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సాదరంగా ఆహ్వానం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. గరుడోత్స వంను పురస్కరించుకుని ప్రధాన ఆలయంతో పాటు పరిసరాలు, గ్రామ దేవతలు పుష్పాలంకరణతో భక్తులను విశే షంగా ఆకట్టుకున్నాయి. స్వామి వారి గర్భాలయం సుగంధ భరిత పరిమళాలను వెదజల్లే పుష్పాలతో అలంకరణ చేయడంతో భక్తులు స్వామిని దర్శించి భక్తితో పరవశించారు. అలాగే గరుడమాలను తయారు చేయడంలో మహిళలు ఉత్సాహ భరితంగా భాగస్వాములయ్యారు.

రాహు-కేతు పూజల్లో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాల కృష్ణారావు కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఆలయ అధికారులు, స్థానిక న్యాయమూర్తులు ఈయనకు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మృత్యుం జయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక న్యాయమూర్తులు శ్రీనివాసనాయక్, బేబీరాణి. కోర్టు పర్యవేక్షకులు రవి. ఆలయ ఏఈవోలు మోహన్, విద్యాసాగర్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరి

వరల్డ్ రాబీస్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ

జిల్లా వైద్య అధికారి డా. బాలకృష్ణ నాయక్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: వరల్డ్ రాబీస్ అవేర్‌నెస్ డే సందర్భంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ.. రేబిస్ వ్యాధి ప్రాణాంతకమైందని, దాన్ని నివారించగలిగే మార్గం కేవలం సమయానికి వ్యాక్సిన్ తీసుకోవడమేనని స్పష్టం చేశారు. పెంపుడు జంతువులకు రాబిస్ వ్యాక్సిన్ చేయించాలని సూచించారు. కుక్క కరిచిన వెంటనే బాధితుడు ఆ గాయాన్ని శుభ్రమైన నీటితో కడిగి ప్రథమ చికిత్స చేసి ఆలస్యం చేయకుండా సమీప వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. వెంటనే రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ప్రాణాపాయం తప్పించుకోవచ్చని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లోనూ అవగాహన పెంచడం అత్యంత అవసరమని డాక్టర్ బాలకృష్ణ నాయక్ పేర్కొన్నారు. ప్రజల్లో రేబిస్ వ్యాధి పట్ల మరింత అవగాహన అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ (డీఎస్వో), డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి (డిప్యూటీ డీఎంహెచ్వో), డాక్టర్ స్వరూప్, డాక్టర్ లావణ్యతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

శుభస్వీకరణ కార్యక్రమానికి హాజరైన తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



విశాలాంధ్ర-చంద్రగిరి: తెలుగు దేశం పార్టీ చంద్రగిరి మండల మాజీ అధ్యక్షులు, ఉమ్మ డి చిత్తూరు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు ఇటీవల స్వర్గ స్తులయ్యారు. ఆదివారం వారి స్వగృహం నందు జరిగిన శుభస్వీకరణ కార్యక్రమానికి తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరై పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు చిత్రానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని చైతన్య పరుద్దాం

- పోరాటాలకు సిద్ధం చేద్దాం- ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ తీర్మానం
- 13 గంటల పని వద్దు- 8 గంటల పనే ముద్దు
- లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి: పి.మురళి

విశాలాంధ్ర-తిరుపతి: ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం తిరుపతి బైరాగి పట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్లో జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక వర్గం జరుగుతున్న తీవ్ర నష్టం ఏఐటియుసి నిర్వహించాల్సిన పాత్రపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి.. ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మరీ ముఖ్యంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి దూకుడు పెంచిందని లేబర్ కోడ్స్ అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం మోడీ మెప్పుకోసం శరవేగంగా అమలుపరిచేందుకు సిద్ధపడటం చాలా దుర్మార్గమని 139 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయడం ఓవర్ టైం డ్యూటీలను పెంచడం మహిళా కార్మికుల కు రాత్రి షిఫ్టులు కేటాయించటం పనిచేయించుకోవచ్చు అని అటు కూటమి క్యాబినెట్లోనూ రాష్ట్ర అసెంబ్లీలోనూ తీర్మానం చేయడం చూస్తుంటే ఈ రాష్ట్రంలో కార్మిక వర్గం పట్ల కూటమి నేతలకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. ఎల్ అండ్ టి సుబ్రహ్మణ్యం ఇన్ఫోసిస్ నారాయణమూర్తి బహిరంగంగానే వారానికి ఏడు రోజులు రోజుకు 10 గంటలు పైగా పనిచేయాలని ఆదివారం పూట పెళ్ళాలతో ముచ్చట్లాడాల ఎందుకు ఆదివారం సెలవులు అంటూ మాట్లాడటం చూస్తుంటే కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నాన్ని పెట్టుబడుతారు కోరుకుంటూ ఉంటే దానికి తానా తందానా అంటు తలలు ఊపుతున్నారని చట్టాలు చేస్తున్నారని అందుకే కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి పోరాటాలకు సిద్ధం చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉంది అని వారు అన్నారు. పని గంటలు పెంచిన ప్రభుత్వం జీతాలు పెంచుతూ ఎందుకు నిర్ణయం చేయలేదని పెరుగుతున్న దళకు అనుగుణంగా జీతాలు ఎందుకు పెంచలని గత 13 సంవత్సరాలకు పైగా కార్మికుల పడుతున్న కష్టాలు ఎందుకు మాట్లాడటం లేదు ఎందుకో చట్టాలు చేయటం లేదని వారు గట్టిగా ప్రశ్నించారు. అందుకే కానీ కార్మిక వర్గాన్ని కదిలించాలి పోరాటాలను తీవ్రతరం చేయాలి అందుకు ఏఐటీయూసీ కార్యకర్తలు కాదన్న రంగంలోకి దిగాలి అని సమావేశం తీర్మానించింది. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు దొంగ దారిన ప్రైవేటుపరం చేయటానికి ప్రభుత్వాలు కుతంత్రాలు పన్ను తున్నాయని దొడ్డి దారిన ప్రయత్నాలు సాగిస్తున్నాయని దానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక టీటీడీలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని స్థానికులకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కనీస వేతనాలు అమలు చేయాలని అందుకు పోరాటాలకు సిద్ధం కావాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో శ్రీరాములు. ఎన్.డి.రవి. శివ ,రాజా, మణి. గోవిందస్వామి చముండే శ్వరి ఉదయ్ కుమార్. నారాయణ. కత్తి రవి. నాగేంద్ర. మల్లికార్జున. నాగరాజమ్మ. జాన్. మహేంద్ర. పురుషోత్తం రెడ్డి. బుజ్జి లాజారస్. కార్తీక్ భాష సుజాత ప్రకాష్ రమణయ్య సుశీల రైల్వే బాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మోహినీ అలంకారంలో జగన్మోహనాకారుడు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన ఆదివారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు మోహినీ రూపంలో సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. మోహినీ అవతారం మాయా మోహ నాశనంఈ అలంకారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగి వుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని స్వామివారు ఈ రూపంలో చాటి చెబుతున్నారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గరుడ వాహన సాయంత్రం 6:30 గంటలకు విశేషమైన గరుడవాహనంపై శ్రీమలయప్పస్వామివారు కటాక్షిస్తారు. గరుడ వాహనం సర్వపాప ప్రాయశ్చిత్తం పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.

భక్తులతో నిండిన తిరుమల కొండ

- భక్తుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత

జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: శ్రీవారి గరుడవాహన సేవ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మరియు టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ, స్వయంగా ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ముఖ్య కూడళ్ళను పరిశీలించి రద్దీ నియంత్రణ చర్యలను పర్యవేక్షించారు. భారీగా భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఎటువంటి అవాంతరాలు కలగకుండా పోలీసులు క్షుణ్ణంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందికి ప్రత్యేక సూచనలు చేస్తూ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ ఇబ్బందికర పరిస్థితులకు లోనుకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోతే వెంటనే వారిని "పోలీస్ హెల్ప్‌లైన్ సేవా కేంద్రాలకు" తీసుకెళ్లి వారి బంధువులకు చేరవేయాలని సూచించారు. రహదారులపై ఎలాంటి ఘటనలు జరగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా మళ్లించాలని, ముఖ్య కూడళ్ళ వద్ద ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని కూడా ఆదేశించారు. అదేవిధంగా ఔటర్ రింగ్ రోడ్ మరియు ప్రధాన చౌరస్తాలలో సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని నిరంతరం గమనించాలన్నారు. భక్తులకు కూడా సూచనలు చేస్తూ, గరుడవాహన సేవను ప్రశాంతంగా దర్శించుకోవాలని, తొక్కిసలాటకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులు విడిపోకుండా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా పిల్లలకు తప్పనిసరిగా జియో ట్యాగ్‌లు కట్టాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారు ఎక్కువ రద్దీ ఉన్న ప్రదేశాల్లో ఎక్కువసేపు నిలవకుండా చూసుకోవాలని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది, వాలంటీర్లు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ భక్తులను కోరారు.